ఆదర్శనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్



తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆసిఫ్, మేయర్ భాగ్యలక్ష్మి, పోతిన మహేష్ తదితరులు

వించిపేట(విజయవాడపశ్చిమ): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదర్శనీయుడని వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. వైఎస్సార్ సీపీ 55వ డివిజన్ దళిత నాయకుడు ఏనుగుల సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను వించిపేట, నైజాంగేటుసెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆసిఫ్ ముఖ్య అతిథిగా పాల్గొని, అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అంటరానితనం, కుల నిర్మూళనకు కృషి చేసిన అంబేడ్కర్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మండల శ్రీనివాసరావు, జీవన్, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

ప్రపంచ మానవాళికి దిశానిర్దేశం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): అంబేడ్కర్ తన ఆలోచనలతోనే ప్రపంచ మానవాళికి దిశానిర్దేశం చేశారని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని పాలప్రాజెక్టు సమీపంలోని విగ్రహానికి ఆంజనేయులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లడుతూ భారతదేశానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందించిన సేవలు ఎనలేనివన్నారు. అంబేడ్కర్ స్ఫూర్తితో యువత దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నగర వ్యాప్తంగా..

విజయవాడస్పోర్ట్స్: సమాజంలోని సామాజిక అసమానతలు నిర్మూలించేందుకు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చేసిన కృషి అభినందనీయమని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకులు అన్నారు. అంబేడ్కర్ జయంతి వేడుకలు విజయవాడ ఎంపీ కేశినేని నాని కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

వాడవాడలా నివాళులు

భవానీపురం(విజయవాడ పశ్చిమ): అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమ సమాజమే డాక్టర్ అంబేడ్కర్ ఆశయమని, దాని సాధనకు ప్రతి పౌరుడు పునరంకితం కావాలని వైఎస్సార్ సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు బూదాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం తుమ్మలపల్లి కళాక్షేత్రం ఎదురుగా గల అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎస్సీ సెల్ నాయకులతో కలిసి నివాళులర్పించారు. అంబేడ్కర్‌ను స్ఫూర్తిని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోలిమెట్ల శరత్, లేళ్లపూడి లాజర్, పార్టీ నాయకులు పోతిన మహేష్, రుద్రశంకర్, పల్లె బాబు, సంగీతరావు, డి.సురేష్, పి.రమేష్, కె.డేవిడ్, మరియబాబు, నన్నం దుర్గ, స్రవంతి,జంగా ఆనంద్, శ్యాంప్రసాద్, బోడె ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

వివక్ష లేని, సామరస్య పూర్వకమైన సమాజాన్ని నిర్మించడమే అంబేడ్కర్‌కు మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో పార్టీ విజయవాడ పార్లమెంట్ కో ఆర్డినేటర్ లింగమనేని శివరాం ప్రసాద్, మాజీ డెప్యూటీ మేయర్ గోగుల రమణారావు, ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు టి.సుందర్‌ప్రసాద్, వి.శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పోలిమెట్ల శరత్‌బాబు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రుద్ర శంకర్, పచ్చిగళ్ల రమేష్, చేకూరి శ్రీను, తిప్పబత్తిన బాల, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇంద్ర, సిటీ అధ్యక్షుడు బుదాల శ్రీను, కార్యదర్శి దొడ్డ సురేష్, స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి మేడ రమేష్, డివిజన్ అధ్యక్షులు మేకల మరియబాబు, కండెల డేవిడ్, పల్లె బాబు, అరెం కళ్యాణ్, నాయకురాలు రుద్రపాటి స్రవంతి, నన్నం దుర్గా దేవి పాల్గొన్నారు.

ఏపీసీపీడీసీఎస్ కార్యాలయంలో..

ఏపీసీపీడీసీఎల్ కార్యాలయంలో జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మన్, ఎండీ కె.సంతోషరావు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. టెక్నికల్ డైరెక్టర్ బి.జయభారతరావు, ఎస్ఈ ఎ.మురళీమోహన్, అధికారులు పాల్గొన్నారు.

అల్ మునీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

లబ్బీపేటలోని అల్‌మునీర్ ఫౌండేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. అంబేడ్కర్ చిత్రపటానికి ఫౌండేషన్ చైర్మన్ షేక్ మునీర్‌అహ్మద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అడ్వకేట్స్ అసోసియేషన్ కార్యదర్శి అబ్దుల్ మతీన్, కోశాధికారి ఖలీలుల్లా, షఫీ అహ్మద్, ఎండీ ఇంతియాజ్, హుస్సేన్ పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్‌లో..

ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇన్‌చార్జ్ అడ్మిన్ డీసీపీ కృష్ణమూర్తి నాయుడు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏడీసీపీలు కనకరాజు, కె.ఆర్.ప్రసాద్, ఏసీపీ పార్థసారథి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ పశ్చిమ కార్యాలయంలో

విద్యాధరపురం బైపాస్ రోడ్‌లోని వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మనోజ్ కొఠారి, జమల పూర్ణమ్మ, కార్పొరేటర్ యలకల చలపతిరావు, పార్టీ నాయకులు దాసి జయప్రకాష్ కెనడి, మధిర ప్రభాకర్, బొబ్బిలి లీలాకుమార్, ఇరువూరి నరసారెడ్డి, రోశిరెడ్డి, బొమ్ము మధు పాల్గొన్నారు. విద్యాధరపురం నాలుగు స్తంభాల సెంటర్‌లో 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, దుర్గారావుల ఆధ్వర్యంలో జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు కార్పొరేటర్లు, ఎస్సీ నాయకులు ఎద్దు సురేష్, మంటి కోటేశ్వరరావు, గోమతోటి వినోద్, కుంభా జోజి, ఈటె రాజేష్, కర్రె రమేష్, మంటి రాము పాల్గొన్నారు. చిట్టినగర్ టీఎంహెచ్ స్కూల్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి 47వ డివిజన్ కార్పొరేటర్ గోదావరి గంగ పూలమాల వేసి నివాళులర్పించారు. టేనర్‌పేట మాల చైతన్య సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గోదావరి బాబు, అత్తలూరి పెదబాబు, దళిత నాయకులు పాల్గొన్నారు. టేనర్‌పేటలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో పేదలకు చీరలు, మజ్జిగ పంపిణీ చేశారు. కామళ్ల జోజి, కామళ్ల కిషోర్, బొప్పన రాంబాబు పాల్గొన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డ్‌కాలనీలోని షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెట్టి రామారావు ఆధ్వర్యంలో జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో సంఘం సెక్రటరీ దాసరి బుజ్జి, ట్రెజరర్ కోన సురేష్, అడ్వైజరీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పుస్తకాలు, జామెంట్రీ బాక్స్‌లు పంపిణీ చేశారు.

51వ డివిజన్‌లో..

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తిని నేటి తరం అందిపుచ్చుకోవాలని 51వ డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు మరుపిళ్ల రాజేష్ అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని రాజేష్ కార్యాలయంలో వేడుకలను ఆదివారం నిర్వహించారు. పార్టీ లీగల్ సెల్ సభ్యుడు బెవర ఉమామహేశ్వరరావు, బీసీ నాయకులు గోగుల నాగరాజు, రాష్ట్ర నగరాల యువజన సంఘం ఉపాధ్యక్షులు బాయన బెనర్జీ, సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం ధర్మకర్త మరుపిళ్ల తిలక్, నాయకులు పిళ్లా ఆనంద్‌కుమార్; పోతిన విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ కేశినేని నాని కార్యాలయంలో నివాళులు



నైజాంగేటు సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఆసిఫ్, నాయకులు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చలసాని ఆంజనేయులు



విద్యాధరపురంలో నివాళులర్పిస్తున్న ఆసిఫ్, కార్పొరేటర్లు



పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఆసిఫ్, భాగ్యలక్ష్మి, జమల పూర్ణమ్మ, మనోజ్ కొఠారి



టేనర్ పేటలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ గోదావరి గంగ తదితరులు

క్లుప్తంగా

'కూటమితో వైఎస్ జగన్‌కు ప్రాణహాని'



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): టీడీపీ కూటమి వలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రాణహాని ఉన్నట్లు తమకు అనుమానం కలుగుతుందని వైఎస్సార్ సీపీ నేత పోతిన మహేష్ పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని నిరసిస్తూ పోతిన మహేష్ తన కార్యాలయం వద్ద అనుచరులతో కలిసి ఆదివారం సాయంత్రం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌కు వస్తున్న అపూర్వ స్పందన చూసి ఓర్వలేకే ఈ విధమైన కుట్ర పన్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జననేత సీఎం జగన్ ఎదుర్కోలేకే కుట్రలు పనుతున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రిపై దాడిలో కూటమినేతల కుట్ర ఉందని, బలమైన నాయకులు ప్రోద్బలం ఉందని అనుమానం కలుగుతుందని చెప్పారు. ఈ కుట్రను చేధించాలని నిఘా వర్గాలను కోరారు. దీనిపై కేంద్ర ఎన్నికల కమిషన్ విచారణ వేగవంతం చేయాలన్నారు. ఎన్నికల స్పెషల్ అబ్జర్వర్లు కేంద్రానికి వెంటనే నివేదిక పంపాలని, దాడి చేసిన వారిపైన కుట్రలో భాగస్వామ్యం ఉన్న ప్రతి ఒక్కరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం జగన్‌కు భద్రత పెంచాలని కోరారు.

సీఎం జగన్‌పై దాడికి నిరసన వెల్లువ



మధురానగర్(విజయవాడసెంట్రల్): పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాలు, క్రైస్తవుల ఆశాజ్యోతి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై దాడిని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ బందెల దయానందం ఖండించారు. స్థానిక అంబేడ్కర్ కాలనీలో ఆదివారం సాయంత్రం ఆయన సీఎంపై దాడిని ఖండిస్తూ పలువురు పాస్టర్లతో కలిసి కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన శాంతి, దయ, క్షమాగుణంతో జనరంజకంగా పాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి విచారకరమన్నారు. ఈ దాడిని యావత్ క్రైస్తవ సమాజం ఖండిస్తుందన్నారు. వైఎస్ జగన్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్ని చర్చిల్లో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశామని చెప్పారు. సీఎం వైఎస్ జగన్, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తొలుత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెవరెండ్ డాక్టర్ కనపర్తి ప్రభాకర్, పాస్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి పూజ



కృష్ణలంక(విజయవాడతూర్పు): కృష్ణలంక, మెట్లబజార్‌లోని కోదండ రామాలయంలో శ్రీ అయ్యప్పస్వామి పూజ, భజన 42వ వార్షికోత్సవం గురుస్వామి శరత్ స్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు, భిక్ష స్వీకరించారు. అనంతరం పడిపాట నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్‌స్వామి మాట్లాడుతూ గత 42 సంవత్సరాలుగా తమకు అన్ని విధాలుగా సహకరిస్తున్న స్వాములకు, గురుస్వాములకు, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. గురుస్వాములు దీపక్, చిరంజీవి, కుమార్, రామకృష్ణ, వాసు, ఎన్.సుబ్బారావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పూజలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): అయోధ్యనగర్ శ్రీదత్తసాయి శివ కామేశ్వరీ పీఠంలో ఆదివారం శ్రీధర్మ పరిషత్ మహాసంస్థానమ్ ఆధ్వర్యాన వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూర్ణఫల(కొబ్బరికాయ) అర్చన నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చన, శ్రీ చక్రార్చనలు శాస్త్రోక్తంగా చేశారు. కార్యక్రమాలను పీఠం వ్యవస్థాపకుడు అవ్వా హేమసుందర వరప్రసాద్ పర్యవేక్షించారు. అలాగే శ్రీశివజ్ఞాన పీఠంలో వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అక్షరాంభికకు పలు రకాల పుష్పాలతో అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీ శివాచార్యస్వామి వసంత నవరాత్రి ఉత్సవాల విశిష్టతను వివరించారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్
- 44వ డివిజన్‌లో విస్తృత పర్యటన



44వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఆసిఫ్, రత్నకుమారి, దుర్గారావు తదితరులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ కోరారు. విద్యాధరపురం చెరువు సెంటర్ ప్రాంతంలో 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైలవరపు దుర్గారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న ఆసిఫ్ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు సంపూర్ణంగా తమకు అందాయని, మా ఇంటి బిడ్డ వైఎస్ జగన్‌కు మేమే అండగా నిలుస్తామని ప్రజలు ముక్త కంఠంతో చెబుతున్నారని ఆసిఫ్ తెలిపారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు అనేక సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. ఇంకా ఏమైనా సమస్యలు అపరిష్కృతంగా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఫ్యాన్ గుర్తుపై ఎంపీ, ఎమ్మెల్యే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రతినిధులంతా ప్రజల్లోనే ఉండాలనే సీఎం వైఎస్ జగనన్న ఆదేశాలతో తాము గడప గడపకు మన ప్రభుత్వం వంటి కార్యక్రమాలతో ప్రజల్లోనే ఉన్నామని చెప్పారు. ఏ ఇంటి గడపలోకి వెళ్లినా మహిళలంతా చిరునవ్వుతో స్వాగతం పలుకుతున్నారని, మమ్మల్ని ఓటు వేయమని అడగనవసరం లేదని, మేమంతా జగనన్న వెంటే ఉన్నామంటూ చెబుతున్నారని ఆసిఫ్ వివరించారు.

మతతత్వ పార్టీ కూటమికి బుద్ధి చెప్పండి

మతతత్వ పార్టీతో జతకట్టిన జనసేన, టీడీపీల కూటమికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆసిఫ్ కోరారు. మతాన్ని అడ్డుపెట్టుకుని ప్రజల్ని విభజించి పాలిస్తున్న బీజేపీ పశ్చిమ అభ్యర్థి సుజనా చౌదరి నేర చరిత్ర అందరికీ తెలిసిందేనని, అటువంటి వ్యక్తిని ఎన్నుకుంటే అందినకాడికి దోచుకోవడం తప్ప ప్రజా సంక్షేమాన్ని, నియోజకవర్గ అభివృద్ధి గురించి పట్టించుకునే పరిస్థితి ఉండదన్నారు. స్థానికుడు కావాలా లేదా ఢిల్లీ లాబీయింగ్ మాస్టర్ కావాలో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. నాయకులు వీరంకి సత్యనారాయణ, వడ్లాని మాధవరావు, రెడ్డిపల్లి రాజు, సంభాన బాబూరావు, వల్లం రవికుమార్, అంకాన నాగరాజు, కుంభా జోజి, ఇనపకుర్తి రాము, ఎ.రామలక్ష్మి, టి.విజయలక్ష్మి, నాగలక్ష్మి, శివమ్మ, ఎం.హైమ, గొంది శాంతి, డి.రాము, తంగెళ్ల రాము, జిలాని, జీఎంసీ అల్తాఫ్, బోర మల్లేశ్వరరెడ్డి, ముత్తా వాసు, ముత్యాల రాంబాబు, మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కూటమిని సాగనంపితేనే ప్రజాస్వామ్య పరిరక్షణ

భవానీపురం(విజయవాడపశ్చిమ): రాష్ట్రంలో హత్యా రాజకీయాలకు తెగబడుతున్న చంద్రబాబు కూటమిని రానున్న ఎన్నికల్లో ఇళ్లకు సాగనంపితేనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై జరిపిన రాళ్ల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. దాడికి నిరసనగా విద్యాధరపురం 44వ డివిజన్ చెరువు సెంటర్‌లో చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ ముద్రించిన ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిని రాళ్లతో కొట్టండి, దాడులు చేయండి అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి దాడులకు ఉసిగొల్పుతున్న చంద్రబాబు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న ఇటువంటి నాయకులను ఎన్నికల్లో పాల్గొనకుండా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎం వైఎస్ జగన్‌పై దాడి హేయం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): విజయవాడ నగరంలో నిర్వహించిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వ లేక సీఎం వైఎస్ జగన్‌పై దాడి చేశారని వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్. మెహరాజ్ పేర్కొన్నారు. దాడిని ఆయన ఖండించారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఇక ఎన్నికల్లో తమ పని అయిపోయిందని భావిస్తున్న టీడీపీ కూటమి ఇటువంటి కుట్రలకు తెర లేపిందన్నారు. దాడి చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలన్నారు. జగన్‌పై జరిగిన దాడిపై అన్ని వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని, నీతి మాలిన కుట్రలకు పాల్పడుతున్న టీడీపీ, బీజేపీ, జనసేనను ప్రజలు తరిమికొట్టే సమయం దగ్గరలోనే ఉందని చెప్పారు.

పక్కా పథకం ప్రకారమే దాడి

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడి పక్కా పథకం ప్రకారమే జరిగినట్లు అర్థమవుతుందని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మెహబూబ్ షేక్ అన్నారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరి ఆదరాభిమానాలు చూరగొన్న వైఎస్ జగన్‌పై దాడి చేయడం అంటే, రాష్ట్ర ప్రజలందరిపై, ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనన్నారు. దీని వెనుక ఎవరు ఉన్నారు, ఎవరు కుట్రలు చేశారనేది ఎన్నికల కమిషన్, పోలీసులు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.

దాడి విషయంలో టీడీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారం చూస్తుంటే, పలు అనుమానాలు కలుగుతున్నారని మండిపడ్డారు. ఈ దాడి వెనుక లోకేష్, చంద్రబాబు కుట్రలు దాగి ఉన్నాయన్నారు.



సీఎం జగన్‌పై దాడి ఘటనపై నిరసన తెలుపుతున్న ఆసిఫ్, పార్టీ శ్రేణులు

రేపు సిద్ధార్థలో మాగ్నోవా 2కే24



పోస్టర్‌ను ఆవిష్కరించిన కళాశాల ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు చదువుతున్న విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు మాగ్నోవా–2కే24 పేరుతో ఈ నెల 16వ తేదీ మంగళవారం సిద్ధార్థ ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నామని పీబీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ చెప్పారు. మాగ్నోవా 2కే24 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కళాశాల ఆవరణలోని సెమినార్ హాల్‌లో ఆదివారం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా మాగ్నోవా పేరుతో పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెనరా బ్యాంక్ విజయవాడ జనరల్ మేనేజర్ పి.రవివర్మ హాజరవుతారని చెప్పారు. కళాశాల బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి కేవీ.రమేష్ చంద్ర మాట్లాడుతూ బిజినెస్ బ్రెయిన్ బ్యాటిల్, మార్కెట్ మేకర్స్, మాస్టర్ మైండ్స్ (యంగ్ మేనేజర్), బిజ్ బ్లాస్ట్(బిజినెస్ ప్లాన్), మిస్టర్ అండ్ మిస్ మాగ్నోవా, ఐపీఎల్ ఆక్షన్, లెట్స్ రీల్ ఇట్(రీల్ మేకర్) వంటి అంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. అదే రోజు సాయంత్రం పోటీల విజేతలకు బహుమతులను అందజేస్తామని చెప్పారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ప్రొఫెసర్ రాజేష్ సి.జంపాల, ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కె.విజయ్, కె.శ్రీనివాసులు, పి.కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌కు కేంద్రం భద్రత పెంచాలి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కేంద్ర ప్రభుత్వం భద్రత పెంచాలని జాతీయ కాపు సమాఖ్య అధ్యక్షుడు నరహరిశెట్టి శ్రీహరి డిమాండ్ చేశారు. శనివారం బస్సుయాత్రలో భాగంగా విజయవాడలో పర్యటిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి పాల్పడటం అత్యంత దారుణమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను విఘాతం కలిగించేందుకు తెలుగుదేశం పార్టీ ఈ విధమైన దాడులకు తెగబడుతుందని ప్రజలందరూ భావిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అరాచక పరిస్థితులను సృష్టించి తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న ప్రతిపక్షాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ విధమైన సంఘటనలకు తావు లేదన్నారు. దాడులు, హత్యా రాజకీయాలు అనాగరిక చర్యలని పేర్కొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



మజ్జిగ పంపిణీ చేస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): వేసవిలో స్వచ్ఛంద సేవా సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేసి పాదచారులకు నీరు, మజ్జిగను పంపిణీ చేయడం అభినందనీయమని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సూర్యసత్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయిరాం థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మేయర్ భాగ్యలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. అనంతరం చలివేంద్రంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పేదలకు మందులను అందిస్తున్నారని, చలివేంద్రం ఏర్పాటు చేసి పాదచారులకు మజ్జిగ పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రాజగిరి సోమేశ్వరరావు, సురకాశి ఈశ్వరరావు, బెవర సూర్యనారాయణ, సాయిరాం థియేటర్ యజమాన్యం సత్యనారాయణ, వేముల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చిట్టినగర్, కలరా హాస్పిటల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పాదచారులకు, వాహన చోదకులకు మజ్జిగ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు ఎస్కే మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా పాదచారులకు మజ్జిగ పంపిణీ చేస్తున్నామన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శరత్‌కుమార్, సహాయ కార్యదర్శి యు.కనకారావు, శ్రీనివాసకుమార్, కొమెర రాజు, కానూళ్ల చంద్రశేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట అగ్నిమాపక అధికారి టి.శ్రీనివాసరావు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని కేటీ రోడ్డులోని కొత్తపేట అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం స్థానికులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత అగ్నిమాపక వీరులకు నివాళులర్పించిన అనంతరం ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రమాదవశాత్తూ మంటలు వ్యాపిస్తే ప్రాణనష్టం జరగకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలో తెలిపారు. స్థానిక ప్రజలు, వ్యాపారులు పాల్గొన్నారు.